RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 బుధవారం 11 సెప్టెంబర్ 2024

Digital Edition

## నిబంధనల ప్రకారం ముందుకెళ్తాం:

**మన సాక్షి గొంతుక డెస్క్**




తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపులకుసంబంధించి కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇక, కోర్టు వ్యాఖ్యలపైతాజాగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. ఈ క్రమంలోనిబంధనల ప్రకారం నడుచుకుంటామని కామెంట్స్ చేశారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఫిరాయింపులకు సంబంధించి కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది. నిబంధనల ప్రకారం మేము నడుచుకుంటాం. పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. నేను తీసుకునే నిర్ణయం రాబోయే కాలంలో తెలుస్తుంది అంటూ కామెంట్స్ చేశారు. 2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున విజయం సాధించి, తర్వాత కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావును అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే విధంగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున విజయం సాధించిన దానం నాగేందర్ ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా కాంగ్రెస్లో చేరారని, ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో పిటిషన్ వేశారు. అలాగే నాగేందర్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా స్పీకర్ సమయం ఇవ్వడం లేదంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్రెడ్డి ఇంకో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్సేన్రెడ్డి సుదీర్ఘ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే.

## పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ అన్ని వ్యవస్థలను నాశనం

**ప్రతిపక్షానికి చెందిన సభ్యుడిని పీఏసీ చైర్మన్గా చేస్తే ఎందుకు తప్పు**



**మన సాక్షి గొంతుక డెస్క్**

మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం మీడియాతోమాట్లాడుతూ..'అసెంబ్లీ చైర్ను కొందరు ప్రతిపక్ష నేతలు అప్రతిష్ట పాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతల్లో ఆక్రోశం కనిపిస్తోంది. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ అన్ని వ్యవస్థలను నాశనం చేసింది. ప్రతిపక్షానికి చెందిన సభ్యుడిని పీఏసీ చైర్మన్గా చేస్తే ఎందుకు తప్పు పడుతున్నారు. బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే మాకు ఏం సంబంధం?. పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ.. తాను బీఆర్ఎస్ సభ్యుడేనని స్పష్టంగా చెప్పారు. సంఖ్యా బలంపరంగా బీఆర్ఎస్ నుంచి ముగ్గురికి అవకాశం ఇచ్చారు.బీఆర్ఎస్ అంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వీరు ముగ్గురేనా? మిగతా వారు లేరా?. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరికెపూడి గాంధీ కలిశారు. అందులో తప్పేముంది?. ప్రజాస్వామ్యం గురించి బీఆర్ఎస్ నేతలుమాట్లాడటంహాస్యాస్పదంగా ఉంది. గతంలో సీఎల్పీ లీడర్గా భట్టి విక్రమార్క ఉంటే కేసీఆర్ ఓర్వలేకపోయారుఎమ్మెల్యేల అంశంలో హైకోర్టు ఏం చేయాలో చెప్పలేదు. నాలుగు వారాల్లో ప్రక్రియ మొదలు పెట్టాలని చెప్పింది. లెజిస్లేచర్ వ్యవస్థలో న్యాయవ్యవస్థ జోక్యం ఎంత వరకు ఉంటుందో అనే అంశంపై చర్చ జరుగుతోంది. షెడ్యూల్ ప్రకారం ఇంత సమయంలో నిర్ణయం జరగాలని చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా ఎంతో సంతోషంగా ఉన్నారు' అంటూ కామెంట్స్ చేశారు.

## నిధుల వాటాను 50శాతానికి పెంచాలి

**మనసాక్షి గొంతుక డెస్క్**

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటాను 50శాతానికి పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సంఘాన్ని కోరారు. మంగళవారం ప్రజాభవన్లో 16వ ఆర్థిక సంఘం సమావేశం జరిగింది. ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్రెడ్డి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్గా'గా పిలుస్తున్నామన్నారు. బలమైనా పునాదులున్నా.. రాష్ట్రం ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటోందని చెప్పారు. భారీ రుణభారం రూ. 6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు.గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు భారీగా అప్పులు చేశారు. ఆదాయంలో అధికంగా రుణాల చెల్లింపులకే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించాల్సి ఉంది. నిర్వహణ సరిగా లేకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం పడుతుంది. రుణ సమస్య పరిష్కారానికి తగిన సహాయం, మద్దతు ఇవ్వాలి. రుణాల్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి. రీస్ట్రక్చర్ చేయకపోతే అదనపు ఆర్థిక సాయం చేయాలి తెలంగాణను ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యత నెరవేరుస్తాం"అని సీఎం రేవంత్ తెలిపారు.



## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలో ఇటీవలి వరదల కారణంగాచనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం అందించనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. వరదలతో ప్రభావితమైన ప్రతి కుటుంబానికి రూ. 16,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు ఇటీవలి వర్షాలకు ప్రభావితం అయ్యాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు సాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల ప్రభావంపై సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్లతోపాటు మున్సిపల్, వ్యవసాయం, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రహదారులు, భవనాలు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.సమీక్షలో అధికారులు మాట్లాడుతూ.. వరదల కారణంగా ఖమ్మం జిల్లాలో ఆరుగురు, కొత్తగూడెంలో ఐదుగురు, ములుగులో నలుగురు, కామారెడ్డి, వనపర్తిలలో ముగ్గురి చొప్పున చనిపోయారని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలతో పూర్తిగా, పాక్షికంగా కూలిపోయిన ఇళ్లను గుర్తించి.. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వరదలతో ప్రభావితమైన ప్రతి కుటుంబానికి రూ. 16,500 చొప్పున సాయం అందించాలని.. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నేరుగా బాధితుల ఖాతాల్లోనే జమ చేయాలని ఆదేశించారు. తొలుత రూ. 10 వేల ఆర్థిక సాయం అనుకున్నప్పటికీ.. మానవతా దృక్పథంతో దాన్ని రూ. 16,500కు పెంచామని చెప్పారు.

## వినేశ్ వర్సెస్ యోగేశ్

**మన సాక్షి గొంతుక డెస్క్**


అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ హరియాణాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అన్ని పార్టీలు వరుసపెట్టి అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్నాయి. స్టార్ రెజ్లర్ వినేశ్ పోటీ చేస్తుండటంతో జులానా అసెంబ్లీ నియోజకవర్గం వార్తల్లో నిలిచింది. ఆమె కాంగ్రెస్ అభ్యర్థికాగా.. అక్కడి నుంచి భాజపా యూత్ లీడర్ కెప్టెన్ యోగేశ్ బైరాగి ని బరిలో దింపింది. దాంతో అక్కడ వినేశ్ వర్సెస్ యోగేశ్ గా మారింది.

హరియాణాలో మొత్తం 90 నియోజకవర్గాలు ఉండగా.. 21 మంది అభ్యర్థులతో భాజపా రెండో జాబితాను విడుదల చేసింది. అందులోనే జులానా నుంచి యోగేశ్కు టికెట్ కేటాయించినట్టు వెల్లడించింది. ఆయన భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు. భాజపా స్పోర్ట్స్ సెల్ హరియాణా విభాగానికి కో కన్వీనర్గా వ్యవహరిస్తున్నారు. తన ఫేస్బుక్ బయోలో మాజీ పైలట్గా పేర్కొన్నారు. ఆయనది జింద్ జిల్లా. భాజపా ఇప్పటికే 67 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే.భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియాలు ఇటీవల కాంగ్రెస్లో చేరారు. దిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ కాంగ్రెస్ కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయన్ను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాలో వినేశ్ పేరును కాంగ్రెస్ ప్రకటించింది. మరో రెజ్లర్ బజరంగ్ పునియాకు ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వర్కింగ్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పజెప్పింది. గత శుక్రవారం హస్తం పార్టీ 31 మంది అభ్యర్థులతో జాబితాను విడుదల చేసింది.



## గణేష్ విగ్రహాల నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**మన సాక్షి గొంతుక డెస్క్**




ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. హుస్సేన్ సాగర్లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలంటూ మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆ పిటిషన్పై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందు హుస్సేన్ సాగర్లో నిమజ్జనాలు వద్దని పిటిషనర్ తన వాదనలు వినిపించారు.గతేడాది ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని రిక్వెస్ట్ చేశారు. అదేవిధంగా 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని కోరారు. పూర్తి వాదనలు విన్న ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చేందుకు నిరాకరించింది. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అదేవిధంగా ఆ పిటిషనన్ను ధర్మాసనం తోసిపుచ్చింది.

## ఎలక్ట్రానిక్ కంపెనీలప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం

**మన సాక్షి గొంతుక డెస్క్**




ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీలప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు.వరదల్లో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ వస్తువులకు రిపేర్లు చేసేఅంశంపై కంపెనీల ప్రతినిధులతో సీఎం చర్చలుజరుపుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..వరదలతో ప్రజల ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిచిపాడైపోయాయి.. కంపెనీలు సామాజిక బాధ్యతతో బాధితఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేసేందుకు ముందుకు రావాలనిచంద్రబాబు కోరారు.అలాగే.. ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్లో అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు విడుదల చేయాలి

**-హన్మకొండ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారికి వినతి సమర్పించిన**

**-ఎబిఎస్ఎఫ్, స్వేరోస్ ఇంటర్నేషనల్, బిఎస్ఎఫ్ సంఘాలు**



**వరంగల్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక)**

:బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడాపాక రాజేందర్, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ స్వేరోస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... హన్మకొండ జిల్లా లోని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రవేట్ పాఠశాలలో ఎస్సి విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 3వ 5వ తరగతి విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా ప్రవేట్ పాఠశాలలో అడ్మిషన్ అవకాశం కల్పించిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల అధికారులు. అట్టి ఎంపికైన బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాల కాలం నుండి నిధులు రాలేకపోవడంతో సంబంధిత ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు డ్రస్సులు పంపిన విషయంలో చొరవ తీసుకోవడం లేదు కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు మంజూరు చేసి అర్హులైన ఎస్సీ విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.

# వీరనారి మని సాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులు అర్పించడం జరిగింది



**మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి ఉప్పల్**

మాత్మ జ్యోతిరావు పూలే సేవ సంగం ఆధ్వర్యంలో వీర నారి మని సాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నీ వాలు అర్పించడం జరిగింది పాల్గొన్న వారు బుర్ర మహేందర్ ముదిరాజ్ జగదీష్ ,నడిగొట్టి చంద్రం, శంకర్, కె లక్శం . మల్లేష్ యాదవ్, గంట శంకర్, .సురేష్ . సురేష్

# సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఎన్సిసి విద్యార్థుల "ఎంపిక ప్రక్రియ"

**-ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ రావు**



**వరంగల్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):**

సీకేఎం గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నూల్ రామదురై ఆదేశాల మేరకు ఎన్సిసి ప్రవేశాల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఎన్సిసి లో సీటు సంపాదించడం ద్వారా ముఖ్యంగా మానసిక దృఢత్వం మరియు శారీరక దృఢత్వం మెరుగుపడి చదువు మీద ధ్యాస పెడతారని అలాగే బి మరియు సి సర్టిఫికెట్ ఎన్సిసి ద్వారా పొందడం వలన మీరు పోలీస్ వ్యవస్థకు సంబంధించిన బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఏ ఆర్, ఎన్ ఎస్ జి, ఎస్ ఎస్ బి వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని ఆర్మీలో అయితే రాత పరీక్ష లేకుండానే ఉద్యోగాలు పొందవచ్చని కాబట్టి మీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలకు విధిగా వచ్చి ఎన్సిసి లో జరిగే కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ ఎన్సిసి ఎంపిక ప్రక్రియలో భాగంగా 100 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 42 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. వీరికి రన్నింగ్, ఫిజికల్ టెస్ట్ మరియు రాత పరీక్ష ద్వారా స్క్రీనింగ్ చేసి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రరీ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, సూపరింటెంట్ శ్రీనివాస్, పదవ బెటాలియన్ బిహెచ్ఎం ప్రదీప్ మానే, హవల్దార్ భాష, హవల్దార్ డీజీ కుమార్ మరియు సీనియర్ క్యాడేట్స్ సూర్య, ఉదయ్, నిహిత్, సాయి, భాను తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ ఉత్సవాల్లో చెక్కిళ్ల భజన

**హైదరాబాద్ బయలుదేరిన భజన మండలి..**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం రామలింగేశ్వర స్వామి భజన మండలి,గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైదరాబాదులోని ఉప్పల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు చెక్కిళ్ల భజన చేయుటకు రామలింగేశ్వర స్వామి భజన బృందాన్ని ఆహ్వానించారు, అనంతరం భజన మండలి సభ్యులు పూజలు భజనలు నిర్వహించేందుకు హైదరాబాదు కు తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో పూజారి జంగిలి ఆంజనేయులు, పూజారి జంగిలి శ్రీరామ్, బత్తిని బాల మల్లయ్య, ఎర్రోజు శ్రీనివాస్, పల్లపు రామకృష్ణ, పెసరుధర్మయ్య, బత్తిని రవి, దామెర సురేష్, తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# పేదల పాలిటి సంజీవని ఆర్వీఎం హాస్పిటల్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండలం అలింపూర్ గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఆర్ వి ఎం హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు వివిధ విభాగాల వైద్యులు గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు అలాగే అవసరమైన వారికి శస్త్ర చికిత్స నిమిత్తం వారి వాహనంలో తీసుకెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు మసూద్ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులకు ఆర్ వి ఎం హాస్పిటల్ పేదలకు సంజీవనిగా సేవలందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతిభాస్కర్ మైనార్టీ నాయకులు ఎండి నజీర్ పెదపాటి కర్ణాకర్ మరియు నిర్వాహకుడు గణేష్ రెడ్డి వైద్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యభిచార ముఠా గుట్టు రట్టు "ఇద్దరు అరెస్ట్"

**-గోపాలపురం శివసాయి కాలనీలో ఇల్లు కిరాయికి తీసుకొని వ్యభిచారం**

**వరంగల్ సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):**

నమ్మదగిన సమాచారం మేరకు శివసాయి కాలనీ, గోపాలపురం హనుమకొండలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను మరియు విటుడును టాస్క్ ఫోర్స్ మరియు కేయుసీ పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల లోకి వెళ్ళగా హనుమకొండ జిల్లా శివ సాయి కాలనీ, గోపాలపురం కు చెందిన ఒక మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పించి గత సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదిచలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం కందికొండ గ్రామం, మహబూబాబాద్ జిల్లాకి చెందిన విటుడు1. వంగనూరి పవన్ తండ్రి పర్శరాములు వయస్సు 26 కులం మాదిగ ప్రైవేట్ ఉద్యోగి అనే అతను మహిళతో ఒప్పందము కుదిర్చి వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ మరియు కేయూసి పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళను కాపాడి, నిర్వాహకురాలు అయిన . 1.తిమ్మాపురం లలిత భర్త లింగమూర్తి వయస్సు 40 సం.లు కులం వడ్రంగి హౌస్ వైఫ్ షోడశపల్లి వేలేరు మండలం హనమకొండ ను తదుపరి విచారణ నిమిత్తం కేయుసి పోలీసులకు అప్పగించడమైనది. ఏ.మధుసూదన్, ఏసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, వరంగల్ మాట్లాడుతూ.. ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ.. పదే పదే దొరికిన నిర్వాహకులపై పీడీ చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు సార్ల రాజు, ఇన్స్పెక్టర్, భాను ప్రకాష్, ఆర్ఎస్ఐ మరియు మిగితా సిబ్బంది ని ఏసిపి అభినందించారు.

# ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో, ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్ ను ఎన్నుకున్నట్లు హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రేయస్సుకు మరియు పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పిఎస్ హెడ్మాస్టర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా మరియు మండల నోడల్ ఆఫీసర్ గా పదోన్నతులు కల్పించి,పాఠశాలల తనిఖీ చేసే అధికారాన్ని కల్పించాలని కోరారు. పాఠశాల సముదాయ కేంద్రాల (స్కూల్ కాంప్లెక్స్)కు బదులు, గతంలో మాదిరి టి.సి. సెంటర్లను పునరుద్ధరించి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా టీ.సి.కేంద్రాల పరిధిలోని ఉపాధ్యాయుల మరియు సిబ్బంది జీతభత్యాలు చేసే విధంగా డిడిఓ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన మెమోరండాన్ని త్వరలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మరియు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అందజేయనున్నట్లు తెలియచేశారు.

# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చేయాలని

## గానుగుపహాడ్ గ్రామస్తుల నిరసన



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

జనగామ నుండి హుస్నాబాద్ వెళ్ళు రహదారిపై వడ్లకొండ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గానుగుపహాడ్ గ్రామస్తులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ వాహనాలు అన్ని గానుగుపహాడ్ గ్రామం లో నుండి వెళ్లడం వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద వాహనాలు వెల్లడం వలన వాగు పై ఉన్న మరో బ్రిడ్జి కూలిపోయె అవకాశం ఉంది అని అన్నారు.చిన్న పిల్లలు ఇంట్లో నుంచి బయటకు రాని పరిస్థితుల్లో ఉండటం వల్ల ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారని,వేంటనే బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు.

# గణేష్ ఉత్సవ కమిటిలకే మొత్తంగా

## 1,34,000/- విరాళాలు పంపిణి

**చేసిన కాంగ్రెస్ నేత మాజీ జడ్పీటీసీ శ్రీ గుడి వంశీధర్ రెడ్డి**



**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 10.**

జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నేడు తన వ్యక్తి గత కార్యాలయంలో జడ్పీటీసీ శ్రీ గుడి వంశీధర్ రెడ్డి గారిని కలిసిన పలు గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు

.నెల్లుట్ల గ్రామంలో. శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు . పద్మశాలి యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు . శ్రీ నవతరం చింతల బస్తీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు .చింతల బస్తీ ఉత్సవ కమిటీ సభ్యులకు 2000/- రూపాయలు విగ్నేష్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు . అంభేడ్కర్ మెయిన్ గల్లి యువ చైతన్య యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు .పటేలుగూడెం గ్రామం. మారుతి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు . విగ్నేశ్వరా యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు దుర్గమాత అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- కొత్తపల్లి గ్రామం. గణేష్ మాల యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు . స్నేహ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు .లింగాలఘనపురం, యువసేన యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు. వాజపేయ్ విగ్రహం వద్ద ఉన్న యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకు 5000/- రూపాయలు.సిరిపురం గ్రామం, న్యూ కాలనీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు అంభేద్కర్ యుత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 2000/- రూపాయలు .నవాబుపేట గ్రామం. బస్టాండ్ వద్ద శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు , యువసేన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు జీడికల్ గ్రామమలో బీసీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి మాణిక్యపురం గ్రామం బజరంగ్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి మాదోనిగూడెం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి వడ్డీచర్ల గ్రామంలో ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు కుందారం గ్రామం లక్ష్మి యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి నాగారం గ్రామంలో శ్రీ విఘ్నా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి చీటూరు గ్రామం కుర్మవాడ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి వనపర్తి గ్రామ ఈగల్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు నెలపోగుల గ్రామం ఎస్సీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు లి కళ్లెం గ్రామం ఎస్సి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలులి జనగామ జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000/- రూపాయలు వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లూరి శివ కుమార్ ,పాక్స్ చైర్మన్ శ్రీ బుషిగంపల ఉపేందర్ ,శ్రీ బొల్లంపల్లి నాగేందర్ ,శ్రీ కిసర దిలీప్ రెడ్డి ,శ్రీ బోయిని రాజు గౌడ్ , శ్రీ దుసరి గణపతి ,శ్రీ దామేరా నాగరాజు , శ్రీ లోకుంట్ల ప్రవీణ్ , శ్రీ నీలం మోహన్ , శ్రీ బత్తిని అశోక్ గారు, శ్రీ బుషిగంపల ఆంజనేయులు , మండల యూత్ ప్రెసడెంట్ శ్రీ సంపత్ , శ్రీ ఎండీ అబ్బాస్ , శ్రీ గండి సుకేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఉత్తమ ప్రైవేట్

# ఉపాధ్యాయులకు సన్మానం

**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**




**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,స్థానిక ఎంఈఓ సామల శ్రీనివాస్**

**భావోద్వేగ క్షణాలను పంచుకున్న ప్రైవేటు ఉపాధ్యాయులు**

**మన సాక్షి గొంతుక న్యూస్/ములుగు టౌన్:**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని నిస్వార్థంగా విద్యార్థుల భవిష్యత్తుకు భోధన చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల గౌరవ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఈఓ సామల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యంగా భావించి చాలీచాలని జీతాలతో ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని విద్యారంగంలో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతూ వారి శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు.ఎన్.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం గొప్ప విశేషమని అన్నారు.భావి భారత పౌరులను తీర్చిదిద్దే క్రమంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం కూడా కృషి చేయాలని ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్బోధించారు.డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ దీర్ఘకాలం ప్రైవేట్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులను సన్మాంచే కార్యక్రమం 33 జిల్లాల్లో నిర్ణయించామని ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి శ్రీకారం చుడుతున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో పోటీగా ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా తీవ్రంగా విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఎంతో ఉద్వేగపూరిత వాతావరణంలో గౌరవ సన్మానం తీసుకున్న ఉపాధ్యాయులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు.సముద్రాల మధుసూదనా చారి,భూక్య సమ్మయ్య,లావుడియా రాజు,గొట్టే రమేష్,ముప్పు పూర్ణిందర్,గడ్డం సారంగపాణి,మాడూరి శ్రీనివాస్, దొంతిరెడ్డి నిరంజన్ రెడ్డి,ఇమ్రాన్ ఖాద్రి,బలుగూరి జనార్ధన్ తదితరులను ప్రశంసాపత్రం,జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యులు జి.సంజీవ,ములుగు పట్టణ అధ్యక్షులు కోడిపాక రవి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ కాంట్రాక్టర్ కు ఉత్తమ అవార్డు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జనగామ జిల్లా కేంద్రానికి చెందిన పెయింటింగ్ కాంట్రాక్టర్,సమైక్య పెయింటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అలీమొద్దీన్(బాబా)కు ఉత్తమ కాంట్రాక్టర్ అవార్డు దక్కింది.ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో వరంగల్లోని ఎస్వి కన్వెన్షన్ హాల్లో 'ఏషియన్ కలర్ అవార్డ్స్ 2024' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ కాంట్రాక్టర్లకు అవార్డులు అందజేశారు.ఇందులో భాగంగా జనగామ జిల్లా నుంచి అలీముద్దీన్ ఉత్తమ అవార్డును ఏషియన్ పెయింట్స్ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నారు.ఏషియన్ పెయింట్స్ పురోగతిలో కాంట్రాక్టర్ల కృషి మరువలేనిదని సంస్థ ప్రతినిధులు కొనియాడారు.

# చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

**కొడువటూరు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన రజకులు**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా వెట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం ,భుక్తి కోసం పోరాడిన ధీశాలి రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కొడువటూరు లో ఘనంగా నిర్వహించారు, రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ విసునూరు దొర అరాచకాలకు ఎదురించి దున్నే వారిదే భూమి అని, నిజాం పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, భూస్వామ్య పెత్తందారులను ఎదురించి, పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన దీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిన్నలాపురం ఎల్లయ్య ,శ్రీనివాస్, అశోక్ ,కుమార్, శశి కుమార్, శివకుమార్ ,భాస్కర్ ,రాజు ,రఘు, శ్రీధర్ ,రాజు, అజయ్, కార్తీక్ మరియు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుడిని కలిసిన నాగపురి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్. ఈ సందర్భముగా వారిని నాగపురి కిరణ్ కుమార్ గతములో కోరిన విధముగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి ఆహ్వానించగా, స్వామి ఆశీస్సులతో పీసీసీ వచ్చినందున త్వరలో తప్పక దర్శించుకుంటానని హామీ ఇచ్చారు.

# కిష్టంపేట లో ఘనంగా చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలు

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 10 (చెన్నూర్)**



చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు పేద ప్రజలకు భూమి, అన్నం కావాలని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ భూస్వాముల, రజాకారుల దుర్మార్గాలపైన తను తన కుటుంబం ఎంతో వీరోచితంగా పోరాటం చేసి భూస్వాముల, రజాకార్ల కోరలు పీకేసిన వీరవనిత ఐలమ్మ వర్ధంతి ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ పోరాటానికి నేడు మతం రంగు పులిమి సాయుధ పోరాట వారసత్వాన్ని భవిష్యత్ తరానికి లేకుండా చేయాలని చూస్తున్న నాటి భూస్వాముల, రజాకార్ల వారసులు నేడు తమ మతోన్మాద విధానాలతో తెలంగాణ గడ్డను విద్వేశాల గడ్డగా మార్చాలని కుట్రలు చేస్తున్నారు. వీరి కుట్రలను తిప్పి కొట్టి చరిత్రను కాపాడుకొని భవిష్యత్ తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాతిపల్లి నగేష్, రమాదేవి, మధుకర్, బోగే సత్యం, రాతిపల్లి సంధ్య, సిడం సమ్మక్క, యామిని మోక్ష,విక్కి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి, పోరాట రణభేరి చాకలి ఐలమ్మ వర్ధంతికి హాజరైన ఎం.ఎల్.ఎ కడియం శ్రీహరి

**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 10**



లింగాల గణపురం మండల కేంద్రంలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి సాకలి ఐలమ్మ గారి 39వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి తో పాటు మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి పోరెడ్డి మల్లారెడ్డి మండల అధ్యక్షులు శివకుమార్ గ్రామ అధ్యక్షులు బుట్ రెడ్డి రాజా రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ గ్రామ నాయకులు కార్యకర్తలుభూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగమై దొరల గుండెల్లో సింహస్వప్నమై, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ దొరలను గడీల నుంచి ఉరికించిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని, పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి స్వరాష్ట్ర కాంక్షకు ఆయుస్సు పోసిన పోరాట యోధురాలు, తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ అణిచివేతల స్వభావం కల్గిన నిజాం నిరంకుశ రజాకార్ల మూకలపై అణగారిన వర్గాల మహిళగా ఆమె చేసిన యుద్ధం, దున్నే వాడిదే భూమి, పండించిన పంటపై హక్కు మాదే నంటూ నడిపిన పోరాటం, చూపిన ధైర్యసాహసాలు, ఉద్యమించిన తీరును, ప్రదర్శించిన ధీరత్వము అంతా చారిత్రాత్మకం.అందుకే చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, చైతన్య దీప్తి.. నేడు వారి లి39వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ గారిని స్మరిస్తూ ఆమె నడిపిన పోరాటాన్ని చూపిన తెగువ గుర్తుచేస్తూ, ఐలమ్మ రూపాన్ని పరిచయం చేసి, వారి కోసం నినదించిన సంఘం ఎం ఆర్ పి ఎస్ లో ఉన్నందుకు గర్వపడుతూ లిఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం.తెలంగాణ ప్రజల్ని భ్రమల్లో నెడుతూ పట్టుచీరలు, బంగారు నగలు, కీరిటాలు పెట్టుకున్న దొరసాని రూపంలో ఉన్న లితల్లి ఎప్పటికీ లితెలంగాణకు తల్లి కాదు, దొరలను గడీల నుంచి ఉరికించిన చాకలి ఐలమ్మే తెలంగాణకు తల్లి అని ప్రకటిస్తున్నాం.ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిస్తాం అందరికీ న్యాయం చేకూర్చే సామాజిక తెలంగాణను నిర్మిస్తాం.

# ఘనంగాతెలంగాణవీరవనితచాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి నివాళులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ రూరల్:**






భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో వీరభద్ర రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా రజక సంఘం నాయకులతో పాటు గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని,ఆమె ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఓరుగంటి నర్సింహులు,లక్ష్మయ్య,శ్రీనివాస్,భాస్కర్,బిక్షపతి,మహేందర్,నరేందర్,సిద్దులు,తిరుపతి, సంతోష్,చంద్రమౌళి,ఉపేందర్,శేఖర్,నవీన్, గ్రామస్థులు ఎలబోయిన కొంరయ్య,ఐలయ్య,రావుల రాజయ్య,బాల్నె ఉమాపతి,సింగరి ప్రశాంత్,కత్తుల శివశంకర్,రంగు సిద్దులు,కూకట్ల బాలయ్య,గాదరి ఎల్లయ్య,గడ్డం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింఘాల ఘనపూర్ మండల కేంద్రంలో..........

లింఘాల ఘనపూర్ మండల కేంద్రంలో రజక సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన వీరానారి చాకలి ఐలమ్మ గారి 39వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ కడియం శ్రీహరి తో కాంగ్రెస్ నేత మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమలో మండల పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్,పెద్ద ఎత్తున రజక సంఘం నాయకులు,పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

## సామాజిక సమరసత వేదిక,విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ......

చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా సామాజిక సమరసత వేదిక విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ గారు చూపిన సాహసం తెగువ చూసి ఈ తరం వాళ్లు చాలా నేర్చుకోవాల్సి ఉంది.ఆ రోజుల్లోనే భవిష్యత్ తరాల కోసం వారు ఉద్యమించినటువంటి విధానం ఎందరికో స్ఫూర్తినిస్తుంది ఇప్పుడున్నటువంటి సమస్యలపై అదేవిధంగా పోరాడాల్సిన అవసరం ఉంది దాని కోసమై ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పోరాడితే మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చు అని సమాజానికి సామాజిక సమరసత వేదిక మరొక్కసారి గుర్తు చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక సభ్యులు గుణికంటి రామకృష్ణ,బచ్చు బాలనారాయణ,గుజ్జుల కుమారస్వామి,ఎల్లయ్య,రంజిత్ కుమార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.